بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 06.03.2020 (Telugu)**

## ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరులైన
## హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) సద్గుణముల విశ్వాసభరిత ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 06.03.2020 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డ్రన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్. హజ్రత్ తల్హా బనూ తైమ్ బిన్ ముర్రహ్ తెగకు చెందిన వారు. వీరి తండ్రి గారి పేరు ఉబైదుల్లాహ్ బిన్ ఉస్మాన్ . హజ్రత్ తల్హా గారి ఎడవ తరం ముర్రహ్ బిన్ కాఅబ్ వద్ద హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వంశ వృక్షం కలుస్తుంది. నాలుగవ తరం హజ్రత్ అబూబకర్ వంశ వృక్షంతో కలుస్తుంది. తల్హా గారి తండ్రి ఇస్లాం కాలంను చూడ లేదు. కాని వీరి తల్లి మాత్రం చాలా ఎక్కువ వయస్సును పొంది హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి అనుచరురాలులో ఒకరిగా నిలిచు భాగ్యమును పొందారు. ప్రస్థానం కంటే ముందే వీరు విశ్వాసించారు. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. అయినా కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ సంపదలో నుండి వీరికి కొంత భాగాన్ని ఇచ్చారు.

హజ్రత్ తల్హా ఉహద్ యుద్ధంతో పాటు ఇతర అన్ని యుద్ధములలో పాల్గొన్నారు. హుదైబియా ఒప్పంద సమయంలో కూడ పాల్గొన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్గము లభిస్తుందని ఈ భూలోకంలోనే శుభవార్తనిచ్చిన 10 మంది గొప్ప అనుచరులలో వీరు కూడ ఒకరు. అందరి కంటే ముందు ఇస్లాం స్వీకరించిన 8 మందిలో వీరొకరు. హజ్రత్ అబూబకర్ ద్వారా ఇస్లాం స్వీకరించబడిన మొదటి 5గురు వ్యక్తులలో వీరు కూడ ఒకరు. హజ్రత్ ఉమర్ ఏర్పాటు చేసిన సలహాల సంఘ కమిటి ఆరుగురు సభ్యులలో వీరొకరు. మరణ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరి పట్ల సంతృప్తి కలిగి వుండిరి.

యజీద్ బిన్ రోమాన్ ఇలా ఉల్లేఖించారు. ఒకసారి హజ్రత్ ఉస్మాన్ మరియు హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ ఇరువురు హజ్రత్ జుబైర్ బిన్ అవామ్‌ను అనుసరిస్తూ వెళ్ళి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఇరువురికి ఇస్లాం సందేశంను గూర్చి తెలియపర్చారు. వారి ఇరివురికి పవిత్ర ఖుర్ఆన్ చదివి వినిపించారు. వారికి ఇస్లాం నైతిక హక్కులను గూర్చి తెలియజేశారు. వారి ఇరువురితో అల్లాహ్ తాలా నుండి లభించు భాగ్యమును గూర్చి వాగ్దానం చేశారు. అప్పుడు ఆ ఇరువురు అనగా హజ్రత్ ఉస్మాన్ మరియు హజ్రత్ తల్హా ఇరువురు ఇస్లాంను స్వీకరించారు. ఆపై హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను బలపర్చారు. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. సీరియాలోనే ప్రసిద్ధి గాంచిన బస్రా అనే నగరంలోని విధులలో నేనున్నాను. అక్కడి ఒక యూద పండితుడు తమ సమూఅహ్‌లో అనగా యూదుల ప్రార్థన మందిరంలో ప్రయాణికులలో మక్కాకు చెందినవారు ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించెను. అందుకు నేనున్నాను అని సమాధానమిచ్చాను. అప్పుడు అతడు అహ్మద్ అవతరించాడా? అని అడిగాడు. అహ్మద్ ఎవరు? అని నేను అతడిని మరల ప్రశ్నించాను. అందుకు అతడు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడు, ఈ మాసంలోనే అతడు అవతరించును, వారే అంతిమ ప్రవక్త అని, వారు మక్కాలో అవతరించెదరని, వారు ఖర్జూర తోటలు, బంజర్ నేలలు, సుందరమైన, అలికిడి గల ప్రాంతము వైపు వారు ప్రస్థానం చేయుదురని, మీరు వారిని వదిలి పెట్టకూడదని సమాధానమిచ్చెను. హజ్రత్ తల్హా మరల ఇలా తెలిపారు. అతడు చెప్పిన విషయాలన్ని నా మనస్సులో పాతుకపోయాయి. నేను వేగంగా తిరుగు ప్రయాణం చేపట్టి మక్కాకు చేరుకున్నాను. ఏదైన క్రొత్త విషయం చోటు చేసుకుందా? అని అడిగి తెలుసుకోగా, అప్పుడు ప్రజలు ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ అమీన్ గారు ప్రవక్తుత్వ వాగ్దానం చేశారని, మరియు ఇబ్నే ఉబై ఖహ్ఫా హజ్రత్ అబూబకర్ గారి ఉర్ఫ్ వారిని అనుసరి స్తున్నారని తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే నేను బయలు దేరి హజ్రత్ అబూబకర్ వద్దకు చేరుకున్నా ను. హజ్రత్ తల్హా హజ్రత్ అబూబకర్ కు ఆ యూద పండితుడి మాటలను వినిపించాడు. అప్పుడు హజ్రత్ అబూబకర్ హజ్రత్ తల్హాను వెంటతీసుకొని రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు బయలు దేరి రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిరి. అలా హజ్రత్ తల్హా ఇస్లాంను స్వీకరించెను. ఆ యూద పండితుడు చెప్పిన విషయాలన్నింటిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిపట్ల హర్షంను వ్యక్త పరిచారు.

హజ్రత్ తల్హా ఇస్లాం స్వీకరించినప్పుడు నౌఫిల్ బిన్ ఖువైలద్ బిన్ అద్‌వియా తల్హా గారిని మరియు హజ్రత్ అబూ బకర్ గారిని ఒక త్రాడుతో కట్టివేశారు. అందుకోసమే వారిని మరియు హజ్రత్ అబూబకర్‌లను ఖరీనైన్ అనగా ఇద్దరు సామీప్యులని పిలువబడేవారు. నౌఫిల్ ఖురైష్‌లో తన కఠినత్వం వలన ప్రసిద్ధి చెందెను. హజ్రత్ తల్హాను బంధించిన వారిలో వారి సోదరుడు అనగా హజ్రత్ తల్హా సోదరుడు ఉస్మాన్ బిన్ ఉబైయిద్ కూడ ఉన్నారు. వీరు హజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం సన్నిధికి వెళ్ళకూడదని, ఇస్లాంను వదిలి పెట్టాలని వారిని బంధించారు. ఇమాం బైహఖి ఇలా వ్రాసిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్ ! అద్వియా దుష్టత్వము నుండి వీరిని కాపాడుము అని దుఆ చేశారు.

అబ్దుల్లాహ్ బిన్ సఅద్ తన తండ్రితో ఇలాఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వైపు ప్రస్థానం చేయుచూ హిజాజ్‌కు సమీపంలో ఉన్నటువంటి లేదా మదీనాలో లోయలలో ఒక లోయ అయినా ఖరారా అనే లోయ వరకు చేరుకున్నప్పుడు ఉదయం వేళ సీరియా నుండి వ్యాపార బృందంతో వస్తున్నటువంటి హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ హుజూర్ (స) ను కలిసారు. వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరియు హజ్రత్ అబూ బకర్ లకు సీరియా వస్త్రములను ధరించుటకు సమర్పించారు. చాలా రోజుల నుండి మదీనా వాసులు ఎదురు చూస్తున్నారనే విషయాన్ని కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేశారు. రసూలు ల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వేగంగా ప్రయాణించడం ప్రారంభించారు. హజ్రత్ తల్హా మక్కా చేరుకొని తమ పనులను ముగించుకొని హజ్రత్ అబూ బకర్ కుటుంబీకులను తమ వెంట తీసుకొని మదీనాకు చేరుకొనిరి.

హజ్రత్ తల్హా చేసిన ఆర్థిక త్యాగాల వలన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని దాతగా కొనియాడారు. మూసా బిన్ తల్హా తన తండ్రి తల్హాతో ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ తల్హా పేరు తల్హాతుల్‌ఖైర్ అని నామకరణం చేశారు. తబూక్ మరియు జీ ఖర్ద్ యుద్ధ సమయంలో తల్హాతుల్ ఫయాజ్ అని నామకరణం చేశారు. హునైన్ యుద్ధము సమయంలో తల్హా అల్ జూద్ అని నామకరణం చేశారు. వీటి అర్థాలు కూడ సంపన్నుడు, దాన గుణం గలవాడని గలవు.

సాయిబ్ బిన్ యజీద్ ఇలా ఉల్లేఖించారు. ప్రయాణంలో మరియు బస చేయుటలో నేను హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్‌కు తోడుగా ఉన్నాను. సాధారణముగా డబ్బులు, వస్త్రములు, వంట సరుకుల పంపిణి విషయంలో వారిని మించిన దానగుణం గల మరొకరిని నేను చూడలేదు.

హజ్రత్ తల్హా ఉహద్ రోజున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట ఉన్నారు. వీరు ఆ రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నిలకడగా ఉన్నవారిలో ఒకరు. పైగా వీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మరణించుటకు కూడ వెనుకాడమని ప్రతిజ్ఞ చేశారు. మాలిక్ బిన్ జహీర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణము వేయగా హజ్రత్ తల్హా తన చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టి రక్షణ కవచంగా నిలిచారు. ఆ బాణము వారి చిన్న వ్రేలుకు తగలగా అది పనికి రాకుండా పోయింది. ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ తల్హాను ఒక అవిశ్వాసుడు రెండు సార్లు గాయపరిచెను. మొదటి సారి వారు అతని సమీపంనకు వెళ్ళుచున్నప్పుడు, రెండవ సారి వారు అతని నుండి ప్రక్కకు జరుగుచు న్నప్పుడు. ఫలితముగా చాలా రక్తం కారిపోయినది.

ఈ ఘటనను గూర్చిన వివరణలు ఈ విధముగా గలవు. సీరత్ హల్బియాలోని ఒక కథనములో ఖైస్ బిన్ అబూ హాజిమ ఇలా ఉల్లేఖించారు. నేను ఉహద్ రోజున హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ గారి చేతిని చూశాను. ఆ చెయ్యి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను బాణాల నుండి కాపాడుతూ గాయాలకు గురైనది. మరొక కథనము ప్రకారం ఆ చేతికి భర్ఛీ తగిలింది. ఫలితముగా ఎంతగా రక్తం కారిపోయిందనగా వారు బలహీనత వలన స్పృహ కోల్పోయి క్రిందపడ్డారు. హజ్రత్ అబూబకర్ వారి ముఖముపై నీళ్ళు చల్లి వారిని మేల్కొలుపారు. వారు స్పృహ నుండి బయటికి రావడంతోనే వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలా ఉన్నారని ప్రశ్నించారు. హజ్రత్ అబూబకర్ వారికి క్షేమముగా ఉన్నారని, వారే నన్ను నీ వద్దకు పంపారని సమాధానమిచ్చారు. అందుకు హజ్రత్ తల్హా అల్ హందులిల్లాహ్ కుల్లు ముసీబతున్ బదహు జరా అనగా సకల స్తోత్రములన్నియు అల్లాహ్‌కే చెందును. ప్రతి కష్టము హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత చిన్నదిగా మారును అని పలికారు.

హజ్రత్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో రెండు రక్షణ కవచాలను ధరించారు. హుజూర్ (స) ఉహద్ యుద్ధంలో ఒక ఎత్తైయినా ప్రాంతాన్ని ఎక్కుటకు ప్రయత్నించారు, కాని కవచములు బరువుగా ఉండడం వలన, తల మరియు ముఖమునకు తగిలిన గాయాల వలన కారుచున్న రక్తం వలన ఆ ఎత్తైన ప్రాంతాన్ని ఎక్కలేక పోయారు. ఈ ఘటణ హుజూర్ (స) గాయపడిన తరువాత ఘటణ. రక్తం ఎక్కువగా కారిపోయినందున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బలహీనులైపోయారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తల్హాను క్రింద కూర్చోబెట్టి వారిపై కాళు పెట్టి ఆ ప్రాంతాన్ని ఎక్కగలిగారు. హజ్రత్ జుబైర్ ఇలా తెలిపారు. తల్హా తన కోసం స్వర్గాన్ని అనివార్యము చేసుకున్నాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పలుకుచుండగా నేను విన్నాను.

మరొక కథనములో ఈవిధముగా గలదు. హజ్రత్ తల్హా గారి ఒక కాలుకు దెబ్బ తగిలింది. దాని వలన వారు సరిగా నడవలేక పోయారు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పైకి లేపుచున్న సమయంలో తన తడబడు అడుగుల వలన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎలాంటి బాధ కలుగ కూడదని చాలా జాగ్రతగా, సరిగా నడుచుటకు ప్రయత్నించారు. ఆ తరువాత శాశ్వతముగా వారి కుంటితనం పోయినది. హజ్రత్ తల్హా గారి కుమార్తెలు అయినా ఆయిషా మరియు ఉమ్మే ఇస్‌హాఖ్ ఇరువురు ఇలా ఉల్లేఖించారు. ఉహద్ యుద్ధ సమయంలో మా తండ్రి గారికి 24 గాయాలు అయినాయి.

ఆ యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం గారి రెండు దంతాలు విరిగిపోయాయి. వారి

ముఖానికి కూడ గాయమయ్యింది. హుజూర్ (స) గారు కూడ స్పృహ కోల్పోయారు. హ్రజత్ తల్హా హుజూర్‌ను ఎత్తిపట్టుకొని వెనుకకు అడుగులు వేస్తూ వెంబడిస్తున్న అవిశ్వాసులను ఎదుర్కొనుచు చివరికి ఒక గుహ వరకు చేరుకొనిరి. ఒక బండరాయి ప్రక్కకు ఒరిగి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కూర్చోబెట్టిరి.

ఆ దృశ్యాన్ని హ్రజత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు అనేక కథనాలను ఆధారం చేసుకొని ఇలా వివరణాత్మకముగా తెలిపారు. కొందరు అనుచరులు పరుగెత్తుకుంటూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు గుమికూడారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి యుద్ధం చేయుచున్న ప్రాంతములోనే అవిశ్వాసులు బలముగా దాడి చేశారు. ఒకరి తరువాత మరొక అనుచరుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను కాపాడుటకు ప్రయత్నిస్తూ తమ ప్రాణాలను వీడిచి పెట్టసాగిరి. ఖడ్గముతో దాడి చేయువారు ఒకవైపు ఉండగా మరొకవైపు ఉన్నటువంటి ఎత్తైన ప్రాంతము నుండి చాలా వేగంగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై బాణాలు విసరడం ప్రారంభించారు. శత్రువులు నిరంతరాయంగా బాణాలు విసురుతున్న సమయంలో మక్కా నుండి ప్రస్థానం చేసిన ఖురైష్‌లలో పరిగణించబడుచున్న తల్హా శత్రువులందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖముపైనే బాణాలు విసురు తున్నారని గ్రహించి తమ చేతిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమునకు అడ్డుగా పెట్టారు. ఒక బాణము తరువాత మరొక బాణము పడుతున్నప్పుడు తమ చేతిని అడ్డుపెట్టారు కాని విధేయత, అభిమానం గల అనుచరులు తమ చేతులను ఏ మాత్రం కదలించలేదు. అలాగే బాణాలు పడుతూనే ఉన్నాయి. చివరికి తల్హా చెయ్యి గాయాలతో నుజ్జు నుజ్జు అయిపోయింది. కేవలం ఒక చెయ్యి మాత్రమే పని చేయగల్గుతుంది. కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత ఇస్లాం యొక్క నాలుగవ ఖలీఫా గారి కాలంలో ముసల్మానులు పరస్పరం యుద్ధాలు చేసుకున్నప్పుడు ఎవరో శత్రువు తల్హాను అవమానించడం కోసం మొండిచేయి వాడా అని అన్నాడు. అందుకు సమాధానముగా మరొక అనుచరుడు నిజమే మొండి చేయివాడే, కాని ఎంతటి అదృష్టవంతమైన మొండిచేయి అది. నీకు తెలుసా తల్హా యొక్క ఈ చేయి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును కాపాడు సమయంలో మొండిచేయిగా మారింది అని తెలిపెను. ఉహద్ యుద్ధం తరువాత ఒక అనుచరుడు తల్హాను బాణము నీకు తగిలినప్పుడు నీకు నొప్పికలుగలేదా? అని ప్రశ్నించగా, నొప్పి కలిగేది, నోట్లో నుండి బాధకూడ వెలువడేది. కాని నేను ఆ బాధను బయటికి రానివ్వలేదు. ఎందుకనగా ఒక వేళ నేను బాధను బహిర్గతం చేసినచో నా చేయి కదిలి ఎక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బాణము తగులుతుందో అని భయపడేవాడిని అని సమాధానమిచ్చారు.

హ్రమాఉల్ అసద్ యుద్ధంనకు ఆలస్యముగా బయలుదేరి హ్రజత్ తల్హా హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను చేరుకొనెను. ఆ సమయంలో తల్హా నీ ఆయుధమెక్కడ? అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అందుకు హ్రజత్ తల్హా ఇక్కడే ఉన్నది అని సమాధానమిస్తూ త్వరగా వెళ్ళి తన ఖడ్గమును తీసుకవచ్చి చూపించారు. అప్పటికే తల్హా యదపై ఉహద్‌కు చెందిన 9 గాయాలు ఇంకా అలాగే తగ్గకుండా ఉన్నాయి.

తబూక్ యుద్ధ సమయంలో కొందరు దాంబికులు సువైలం అనే యూదుడి ఇంట్లో ఉన్న విషయం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసింది. ఆ దాంబికులు రసూలుల్లాహ్‌సల్లల్లాహు అలైహి వసల్లంతో ముసల్మానులు తబూక్ యుద్ధానికి వెళ్ళకుండా ఆపుచున్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ తల్హా ఆధ్వర్యంలో కొంత మంది అనుచరులను అతని ఇంటికి పంపి సువైలం ఇంటిని కూల్చివేయమని ఆదేశించారు. హ్రజత్ తల్హా అదే విధముగా ఆచరించారు. జహాక్ బిన్ ఖలీఫా ఇంటి వెనుక బాగం నుండి తప్పించుకొని పారిపోసాగాడు. ఆ సమయంలో అతని కాలు విరిగిపోయింది. అతని మిత్రులు తప్పించుకొని పారిపోయారు. హ్రజత్ అలీ ఇలా ఉల్లేఖించారు. తల్హా మరియు జుబైర్ స్వర్గములో నా ఇద్దరు పొరుగు వారని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపు చుండగా నేను నా చెవులారా విన్నాను.

హ్రజత్ సయీద్ బిన్ జైద్ ఇలా ఉల్లేఖించారు. 9 మంది స్వర్గానికి ఖచ్చితముగా వెళ్ళుతారని నేను సాక్షమివ్వ గలను. మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హిర పర్వతంపై ఉండగా అది కదలడం ప్రారంభించెను. అప్పుడు హుజూర్ (స) ఓ హిరా! కదలకుము. నిశ్చయముగా నీపై ఒక ప్రవక్త, ఒక సత్యవంతుడు, ఒక అమరుడు కాకుండా మరెవరు కూడ లేరు. వారు ఎవరని ప్రశ్నించగా హ్రజత్ సయీద్ ఇలా తెలిపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబూ బకర్, ఉమర్, ఉస్మాన్, అలీ, తల్హా, జుబైర్, సఅద్, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌లు. వీరు 9 మంది ఉన్నారు కదా మరి 10వ వ్యక్తి ఎవరు అని ప్రశ్నించగా, వారు కొద్దిసేపు ఆలోచించి అతడు మరెవరో కాదు నేనే అని హ్రజత్ సయీద్ బిన్ జైద్ సమాధానమిచ్చెను.

హ్రజత్ సయీద్ బిన్ జుబైర్ ఇలా ఉల్లేఖించారు. హ్రజత్ అబూబకర్, హ్రజత్ ఉమర్, హ్రజత్ ఉస్మాన్, హ్రజత్ అలీ, హ్రజత్ తల్హా, హ్రజత్ జుబైర్, హ్రజత్ సఅద్, హ్రజత్ అబ్దుర్రహ్మాన్ మరియు హ్రజత్ సయీద్ బిన్ జైద్ లది ఎలాంటి స్థానమనగా, వీరు యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు పోరాడుతుంటారు. నమాజ్‌లో హుజూర్ (స) వెనకాల నిలబడుతారు. హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైన ఏ అమరుడినైన నడుస్తుండగా చూడదలచినచో వారు తల్హా బిన్ ఉబైదుల్లాహ్‌ను చూడవచ్చును. హ్రజత్ మూసా బిన్ తల్హా మరియు హ్రజత్ ఈసా బిన్ తల్హా తమ తండ్రి గారైన హ్రజత్ తల్హా గారి ద్వారా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

అనుచరులు ఇలా అనేవారు. ఒక పల్లెటూరు చెందిన వ్యక్తి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని మన్ ఖజా నహ్‌బహు అనగా తమ ప్రమాణంను పూర్తి చేసుకున్న వారు ఎవరు? అని ప్రశ్నించెను. అతడు మూడు సార్లు ఇదే అడిగెను. హుజూర్ (స) హ్జ్రత్ తల్హా ను సూచిస్తూ మన్ ఖజా నహ్‌బహు ను పూర్తి చేసిన వ్యక్తి ఇతడే చూడుము. ఇతడే అందుకు నిదర్శనమని తెల్పినారు.

అబ్దుర్రహ్మాన్ బిన్ ఉస్మాన్ ఇలా తెలిపెను. ఒకసారి మేము హ్జ్రత్ తల్హా బిన్‌ఉబైదుల్లాహ్ రజియల్లాహు అన్‌హు వెంట ఉన్నాము. మేము ఎహ్‌రామ్ ధరించి ఉన్నాము. ఎవరో ఒక వ్యక్తి మా వద్దకు ఒక పక్షి మాంసాన్ని బహుమానముగా తీసుకవచ్చెను. హ్జ్రత్ తల్హా దానిని భుజించి, మేము కూడ ఎహ్‌రామ్‌లో ఉన్నప్పుడు ఇతరులు వేటాడిన పక్షి మాంసమును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షంలో తిన్నామని తెలిపిరి.

హ్జ్రత్ ఉమర్ స్వతంత్ర బానిస అస్లం ఇలా ఉల్లేఖించా రు. హ్జ్రత్ ఉమర్ హ్జ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ శరీరంపై రెండు ఎర్రటి మట్టి రంగుతో తయారు చేసిన వస్త్రాలను చూశారు. ఆ సమయంలో వారు ఎహ్‌రామ్‌లోనే ఉన్నారు. అప్పుడు హ్జ్రత్ ఉమర్ ఓ తల్హా! ఈ రెండు వస్త్రాలు ఎందుకు ధరించావు? అని అడిగిరి. అందుకు వారు అమీరుల్ మోమినీన్ నేను వాటికి మట్టి రంగును అద్దాను. హ్జ్రత్ ఉమర్ ఇట్లనిరి. ఓ అనుచర సమూహమా! మీరు ఇమాములు. ప్రజలు మిమ్ములను అనుసరించెదరు. ఒకవేళ ఏ మూర్ఖుడైనా మీ ఒంటిపై ఇలాంటి రెండు వస్త్రాలను చూసినచో, నీవు ఏ రంగును అద్దినా కూడ వారు మాత్రం తల్హా ఎహ్‌రామ్‌లో ఉండి కూడ తెల్లటి వస్త్రాలకు బదులు రెండు రంగు రంగుల వస్త్రాలు ధరించాడు అని ఆరోపణలు చేయుదురు. మరొక కథనములో ఈ పదాలు అధికముగా గలవు. హ్జ్రత్ ఉమర్ ఇట్లనిరి. ఎహ్‌రామ్ కట్టుకొను వారికి ఉత్తమమైన వస్త్రములు తెల్లటి వస్త్రములు. కావున మీరు ప్రజలను అనుమానం వచ్చు నట్టు నడుచుకొనకుము.

జమల్ యుద్ధంలో హ్జ్రత్ తల్హా వీరమరణం పొందారు. ఖైస్ బిన్ అబూ హాజిమ్ ఇలా ఉల్లేఖించారు. మర్వాన్ బిన్ హకం జమల్ యుద్ధంలో హ్జ్రత్ తల్హా మోకాలుకు బాణాము వేయగా నరం తెగి రక్తం కారి పోసాగింది. చేతితో పట్టుకొనగా అగిపోయేది. వదిలి పెట్టగా రక్తం కారిపోతుండేది. హ్జ్రత్ తల్హా ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణం ! ఇప్పటి వరకు మా వద్దకు వారి బాణాలు రాలేదు. మరల ఇట్లనెను. గాయాన్ని వదిలిపెట్టుము. ఎందుకనగా ఈ బాణము అల్లాహ్ వైపు నుండి వచ్చెను. హ్జ్రత్ తల్హా జమల్ యుద్ధంలో హిజ్రి 36వ సంవత్సరం, జమాదిఉస్సాని 10 తేదిన వీరమరణం పొందారు. వీరు వీరమరణం పొందిన సమయంలో వీరికి 64 సంవత్సరాలు గలవు. మరొక కథనములో 62 సంవత్సరాలు అని గలదు.

హ్జ్రత్ తల్హాబిన్ ఉబైదుల్లాహ్‌కు ఇరాక్‌లో ఉన్నటు వంటి భూమిపై నాలుగు నుండి ఐదు లక్షల దీనార్‌ల పంట పండేది. సరా నుండి సుమారుగా 10 వేల దీనారుల పంటలు పండేవి. బనూ తైమ్ తెగకు చెందిన పేదవారందరికి వారు ఏదో విధముగా సహాయము అందించేవారు. వారి వితంతువులకు మరల వివాహాలు చేయించేవారు. వారి కుటుంబాలను పోషించేవారు, వారి వృద్ధులకు సేవలు చేయుటకు సేవకులను కూడ ఏర్పాటు చేశారు. వారిలో అప్పులు ఉన్నవారి అప్పులను వీరే చెల్లించేవారు. అందరి అప్పులను తీర్చారు. ప్రతి సంవత్సరం వారికి పంట రాగానే అందులో నుండి 10వేల దిర్హమ్‌లను హ్జ్రత్ అయిషాకు బహుమానంగా పంపేవారు. హ్జ్రత్ ముఅవియా ముసా బిన్ తల్హాను అబు ముహమ్మద్ అనగా హ్జ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ ఎంత దబ్బును మీకు వదిలినాడు అని ప్రశ్నించెను. అందుకు వారు 22 లక్షల దిర్హమ్‌లు, 2 లక్షల దీనార్‌లు అని సమాధానం ఇచ్చారు.

వారు జమల్ యుద్ధంలో వీరమరణం పొందారు. ఆ విషయంను గూర్చి రాబోవు జుమా ప్రసంగంలో వివరముగా ప్రస్తావించెదను. నేను గత జుమాలో తెల్పినట్లుగా ఈ రోజులలో వ్యాపిస్తున్నటు వంటి కరోనా వైరస్ నుండి తప్పకుండా జాగ్రతలు తీసుకోగలరు. మస్జిద్‌లకు వచ్చేటప్పుడు కూడ జాగ్రతలు పాటిస్తూ రాగలరు. కొద్ది పాటి జర్వం ఉన్నప్పటికి, ఏదేని శరీరక బాధ ఉన్నప్పటికి ప్రజలు సమూహాలుగా ఉన్న ప్రాంతాలకు వెళ్ళకూడదు, స్వయముగా మీరే వారి నుండి దూరముండలగరు. ఇతరులను కూడ దరి చేరకుండా జాగ్రతలు తీసుకోగలరు. అల్లాహ్ తాలా ఈ ప్రపంచాన్ని ఇలాంటి విపత్తుల నుండి కాపాడమని ప్రత్యేకించి దుఆలు చేయగలరు.

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |